ధరణితో భూ సమస్యలు పెరిగాయి

క్రయవిక్రయాలపై పటిష్ట చట్టం అవసరం

ప్రభుత్వ సలహాదారు వి.హన్మంతరావు

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ): పటేల్ పట్వారి విధానం అమల్లో ఉన్న సమయంలో భూ సమస్యలు తక్కువగా ఉండేవని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థను తీసుకురావడంతో అనేక భూ సమస్యలు తలెత్తాయని ప్రభుత్వ సలహాదారు వి.హన్మంతరావు ఆరోపించారు. భూముల క్రయ విక్రయాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమంలో వి.హనుమంతరావు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముఖాముఖి కార్యక్రమంలో ప్రధానంగా భూ సమస్యలే ప్రజల దృష్టికి వచ్చాయని హనుమంతరావు తెలిపారు. గత ప్రభుత్వం ధరణి వ్యవస్థను తీసుకురావడంతో భూ సమస్యలు మరింత పెరిగాయని ఆరోపించారు. అప్పట్లో ప్రజలకు తమ సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం లేకపోయిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నారని చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో గత ప్రభుత్వం ప్రజలను దోచుకుందని ఆయన ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి భూ సమస్యలు పెద్దగా లేవని, తెలంగాణ ఏర్పడిన తర్వాతే సమస్యలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన భూసంస్కరణల ద్వారా పేదలకు లభించిన భూములను కూడా ప్రస్తుతం విక్రయించుకున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే స్థలాన్ని పలువురు వ్యక్తులు కొనుగోలు చేయడం, తిరిగి విక్రయించడం వంటి ఘటనలు జరుగుతున్నాయని హనుమంతరావు తెలిపారు. ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు రెవెన్యూ శాఖ మంత్రి భూముల క్రయవిక్రయాలపై పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఓటర్ల జాబితాపై నేడు గ్రామ, వార్డు సభలు

ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్ – 2026)పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నేడు(గురువారం) రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి బుధవారం 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఈ సభల్లో బూత్ లెవల్ అధికారులు(బీఎల్ఓలు), ఎన్నికల పాఠశాల (చునావ్ పాఠశాల) సభ్యులు పాల్గొని ముసాయిదా ఓటర్ల జాబితా, క్లెయిమ్‌లు – అభ్యంతరాలు, కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ముసాయిదా జాబితాలోని ఓటర్ల పేర్లను బీఎల్ఓలు సభల్లో చదివి వినిపించడంతో పాటు భారత పౌరులై ఉండి జాబితా నుంచి పేర్లు తొలగిపోయిన వారి వివరాలను పరిశీలించనున్నారు. ముసాయిదా జాబితాలో పేర్లు, వివరాల్లో తప్పులు లేదా వ్యత్యాసాలు ఉంటే ఫారం – 8 ద్వారా సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా మృతి చెందిన వారు, డబుల్ ఎంట్రీలు, ఇతర ప్రాంతాలకు తరలిపోయిన వారు వంటి అనర్హుల పేర్లపై ఫారం – 7 ద్వారా అభ్యంతరాలు దాఖలు చేయవచ్చని అధికారులు ప్రజలకు వివరించనున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎంపీ చామల తెలిపారు.

సెప్టెంబర్ 17నే తెలంగాణకు విమోచనం

విమోచన చరిత్రను ప్రతి గడపకూ తీసుకెళ్తాం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ): తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్ష, అణచివేతకు గురైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ డా. బూర నర్సయ్య గౌడ్ అన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ.. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల రక్తచరిత్ర నుంచి తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న విమోచనం లభించిందని పేర్కొన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజాం పాలనలో ఉన్న ఇతర ప్రాంతాల్లో సెప్టెంబర్ 17ను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ, తెలంగాణ విమోచన పోరాటానికి కేంద్రబిందువైన రాష్ట్రంలో అమరవీరులకు అధికారిక గుర్తింపు ఇవ్వకపోవడం చారిత్రక అన్యాయమని అన్నారు. రాష్ట్రం ఏర్పడి 13 ఏళ్లు గడుస్తున్నా అమరవీరుల స్థూపానికి తాళాలు వేసి ఉండటం, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

తెలంగాణ విమోచన పోరాటం ఏ ఒక్క మతానికో సంబంధించినది కాదని నర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు, స్వార్థ రాజకీయాల కోసం ఎంఐఎంకు తలొగ్గి చారిత్రక వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా విమోచన ఉత్సవాలను నిర్వహిస్తోందని, అదే స్ఫూర్తితో తెలంగాణ విమోచన చరిత్రను ప్రతి గడపకూ చేర్చేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సూచనల మేరకు సమగ్ర కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 27న వీరభైరాన్‌పల్లిలో, సెప్టెంబర్ 2న పరకాల అమరధామంలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. సెప్టెంబర్ 17న కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బూర నర్సయ్య గౌడ్ తెలిపారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా బుధవారం ఖాద్రిబాగ్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు ముస్లింలతో కలిసి పాల్గొన్నారు. పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని వీహెచ్ సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఖైరతాబాద్ అధ్యక్షుడు మోతా రోహిత్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, షేక్ జమీర్ జాంగిర్ బాయ్ కమిటీ సభ్యులు సలీం బాయ్, సమీయుల్లా, మమ్మద్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

–హైదరాబాద్ (తెలుగుప్రభ)

జనగణనలో సమగ్ర కుల గణన చేపట్టాలి

10వ ప్రశ్నలో సవరణలు చేయాలి : దాసోజు శ్రవణ్

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ): కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న 2027 జనగణనలో కుల గణనకు సంబంధించి 10వ ప్రశ్నలో సవరణలు చేసి ఓబీసీలు, వాటిలోని ఉపకులాలతో సహా సమగ్ర కుల గణన చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీ (ఇతర వెనుకబడిన తరగతులు) వర్గాన్ని స్పష్టంగా చేర్చాలని కోరారు. ఈ మేరకు బుధవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు రాసిన బహిరంగ లేఖను శ్రవణ్ విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఇప్పటికే ఉన్న అధికారిక ఓబీసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల జాబితాలను సమన్వయం చేసి ఎన్యూమరేటర్లకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. కులాలు, ఉపకులాల నమోదు విషయంలో దేశవ్యాప్తంగా ఒకే విధమైన స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని సూచించారు. జనగణన ప్రారంభానికి ముందే కులాల వర్గీకరణకు సంబంధించిన నియమాలను బహిరంగపరచడంతో పాటు ఎన్యూమరేటర్లకు సమగ్ర శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓబీసీల సామాజిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలు తదితర అంశాలపై భవిష్యత్ విధానాల రూపకల్పనకు ఉపయోగపడేలా కచ్చితమైన కులాల వారీ డేటాను సేకరించాలని దాసోజు శ్రవణ్ కోరారు. సమగ్ర కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాల వాస్తవ జనాభా, సామాజిక పరిస్థితులపై స్పష్టమైన సమాచారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

యూపీ ఎన్నికల్లో ఎంఐఎంకు మద్దతివ్వండి

బిహార్‌లో ఐదు సీట్లు గెలిచాం

ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ సత్తా చాటుతాం

ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ): 2027 ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎంకు మద్దతు ఇచ్చి బలోపేతం చేయాలని ఆ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రజలకు పిలుపునిచ్చారు. మిలాద్–ఉన్–నబీ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి వర్గానికి సొంత నాయకత్వం ఉన్నప్పుడు ముస్లింలకు మాత్రం సొంత నాయకత్వం ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. ఇటీవల బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఐదు స్థానాలు గెలిచిందని, ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని ప్రార్థించాలని కోరారు. ముస్లిం సమాజానికి పార్లమెంట్‌లో తగిన ప్రాతినిధ్యం లేదని, దేశ వ్యాప్తంగా 18 కోట్ల జనాభా ఉన్నప్పటికీ కేవలం 24 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు.

'వందేమాతరం'పై మోడీపై విమర్శలు

వందేమాతరం అంశంపై ప్రధాని నరేంద్ర మోడీపై ఒవైసీ విమర్శలు చేశారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, రవీంద్రనాథ్ ఠాగూర్ రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని నిర్ణయించారని పేర్కొన్నారు. దేశం అందరిదని, ఈ విషయంలో చట్టం తీసుకురావడం ద్వారా ప్రముఖులను అవమానించొద్దని అన్నారు.

యూసీసీపై అమిత్ షాకు కౌంటర్

కేంద్ర హోంమంత్రి అమిత్ షా యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) గురించి మాట్లాడే ముందు దేశంలో నిరుద్యోగంపై దృష్టి పెట్టాలని ఒవైసీ సూచించారు. ఏకరూపత అంటే సమానత్వం కాదని అన్నారు. ఉత్తరాఖండ్, అసోం, గుజరాత్‌లలో యూసీసీ చట్టం తీసుకొచ్చారని ప్రస్తావించారు. రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్ గతంలో చేసిన విమర్శలను కూడా ఆయన ప్రస్తావించారు. 1949లో రాజ్యాంగం ఆమోదమైన కొద్ది రోజులకే ఆర్ఎస్ఎస్ అనుకూల పత్రిక దానిపై అభ్యంతరాలు వ్యక్తం చేసిందని ఆరోపించారు. హిజాబ్ ధరించేందుకు అనుమతించాలని కోరిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు కొట్టివేయడాన్ని ఒవైసీ తప్పుబట్టారు. తీర్పు ఇస్లాంపై దాడిగా భావిస్తున్నా న్నారు. హైదరాబాద్‌లో యువత డ్రగ్స్‌కు బానిసవుతూ భవిష్యత్తును నాశనం చేసుకుంటోందని ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులు, వారి తల్లిదండ్రులు డీ–అడిక్షన్ కేంద్రాలను ఆశ్రయించాలని సూచించారు.

IN THE COURT OF THE III ADDIL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR

O.S.NO. 779 OF 2025

BETWEEN:-
Sri V.SURESH ...Plaintiff
AND
SRI. KANDALA VENRAT REDDY & Others ...Defendants

To
D-6 Sama vijayasimha reddy
S/o. Sama Prabhakar Reddy, Occ:Business, R/o.H. No.6-1-7/P11MIG Phase-I, Hill Colony, Vanasthalipuram, Ranga Reddy District 500 070. Telangana State.

Whereas the Plaintiff above named filed the case against the Defendants herein under suit for specific performance on Agreement of sale to execute Registered Sale deed infavor of Plaintiff in respect of Suit schedule property and the same was posted on.24.09.2026. The Defendants No.6 is therefore directed to appear before the above court either in person or though your pleader with your defense if any at; 10.30AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.

SUIT SCHEDULE PROPERTY

All that the Plot bearing Nos. 19&173 total admeasuring to 457 Sq.YdsSq. Yds. In (Layout permission No.001416/LO/HMDA/0220/GHT/2002, dt: 05-02-2022) in Sy No. 177(P), situated at Koheda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State and bounded as follows

PLOT NO: 19
Plot bearing No. 19 admeasuring 164 Sq. yards or equivalent to 137.125 Sq. Mtrs., Out of 60,522.72 Sq.Mtrs., (Layout Permission No. 001416/LO/HMDA/0220/GHT/2002, dt. 05-02-2022) in Survey No.177P, Situated at KOHEDA VILLAGE, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State and bounded by:- North:Plot Nos.18, South: Plot Nos. 20. East: Open Land, West: 30'-0" Wide Road.

PLOT NO: 172
Plot bearing No. 172 admeasuring 293 Sq. yards or equivalent to 137.125 244.985 Sq. Mtrs., Out of 60,522.72 Sq. Mtrs., (Layout Permission No. 001416/ LO/HMDA/0220/GHT/2002, dt. 05-02-2022) in Survey No.177P, Situated at KOHEDA VILLAGE, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State and bounded by:-North: Plot Nos. 171, South: Open Land, East: Plot No. 113, West: 40'-0" Wide Road

(By the order of the court)
Pradeep Muthyala, Advocate
Flat No.201 Sri Ylns Nilayam, Warasiguda, Secunderabad-500061

IN THE COURT OF THE III ADDIL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT AT:L.B. NAGAR

O.S.NO. 776 OF 2025

BETWEEN:-
SMT. PASUMARTHI JYOTHI ...Plaintiff
AND
SRI. KANDALA VENRAT REDDY & Others ...Defendants

To
(5) Sama karthik reddy, S/o. Sama Shekher Reddy, Occ: Business, R/o. H. No. 5-5-252, Prashanth Nagar Vanasthalipuram, Ranga Reddy District 500070, Telangana State.
(6) Sama vijayasimha reddy S/o. Sama Prabhakar Reddy, Occ: Business, R/o. H.No 6-1-7/P11MIG Phase-I, Hill Colony anasthalipuram, Ranga Reddy District 500 070.Telangana State.
(7) Sama shekher reddy, S/o. Sama Narsimha Reddy, Occupation: Business, R/o. H.No. 5-5-252, Prashanth Nagar, Vanasthalipuram, Ranga Reddy District 500070,Telangana State
(8) Sama prabhakar reddy,S/o. Sama Narsimha Reddy, Occupation:Business, R/o.H.No.6-1-7/P11, HIG Phase-1, Hill Colony,Vanasthalipuram, Ranga Reddy District 500070, Telangana State.
....Defendants

Whereas the Plaintiff above named filed the case against the Defendants herein under suit for specific performance on Agreement of sale to execute Registered Sale deed infavor of Plaintiff in respect of Suit schedule property and the same was posted on. 24-09-2026. The Defendants No.5 to 8 are therefore directed to appear before the above court either in person or though your pleader with your defense if any at; 10.30AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.

SUIT SCHEDULE PROPERTY

All that the Plot bearing Nos. 35 & 113 total admeasuring to 434 Sq. Yds. or equivalent to 362. 879 Sq. Mtrs. out of 60,522.72 Sq. Mtrs., (Layout permission No.001416/LO/HMDA/0220/GHT/2002, dt: 05-02-2022) in Sy No.177(P), situated at Koheda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State and bounded as follows:-

PLOT NO: 35
All that the Plot bearing No. 35 total admeasuring 200 Sq. yards or equivalent to 167.225 Sq. Mtrs., Out of 60,522.72 Sq. Mtrs., (Layout Permission No. 001416/LO/HMDA/0220/GHT/2002, dt. 05-02-2022) Survey No. 177P, Situated at KOHEDA VILLAGE, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State and bounded as follows North: Plot No: 36, South, Plot No. 34, East : 30 Ft wide road, West: Plot No. 60

PLOT NO: 113
All that Plot bearing No. 113 total admeasuring 234 Sq. yards or equivalent to 195.654 Sq. Mtrs. Out of 60,522.72 Sq. Mtrs., (Layout Permission No. 001416/LO/HMDA/0220/GHT/2002, dt. 05-02-2022) in Survey No.177P, Situated at KOHEDA VILLAGE, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State and bounded as follows North: Plot No: 114, South. Neighbor's open land, East : 30 Ft wide road, West: Plot No. 172

(By the order of the court)
Pradeep Muthyala, Advocate
Flat No.201 Sri Ylns Nilayam, Warasiguda, Secunderabad-500061

JM Financial

జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 3వ అంతస్తు, సుఆసిష్ ఐటి పార్క్, ప్లాట్ నెం. 68ఇ, ఆఫీస్ దత్త పాద రోడ్డు, టాటా స్టీల్ ఎదురుగా, బొరివలి (ఇ) ముంబయి-400 066.

వేలం / అమ్మకం నోటీస్

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI ACT) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(6) & 9 క్రింద జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఇక ముందు (**"JMFPL"** గా రిఫర్ చేయబడును) కు తనఖా పెట్టిన స్థిరాస్తులను వేలం అమ్మకం నిర్వహించబడును. అయితే ఈ క్రింద తెల్పిన రుణగ్రహీత రుణ బకాయిలు చెల్లించడంలో విఫలమైందున SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఈ క్రింది తెల్పిన టేబుల్‌లో తెల్పినట్లు నోటీసు తేదీ నుండి 60 రోజులు లోగా బకాయి మొత్తం చెల్లించమని కోరుతూ అధీకృత అధికారి ద్వారా నోటీసు జారీ చేయడమైనది.
కాని అధీకృత అధికారి SARFAESI యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూల్ 8(1) నిబంధనల క్రింద ఈ దిగువ తెల్పిన టేబుల్‌లో గల తనఖా ఆస్తులను స్వాధీనం చేసుకోవడమైనది.
అయినప్పటికీ రుణగ్రహీత JMFPL వారికి పైన తెల్పిన రుణ మొత్తం చెల్లించడంలో విఫలమైనందున ఈ క్రింది తెల్పిన నియమ నిబంధనలు అనుసరించి ఔత్సాహిక కొనుగోలుదారుల నుండి ఈ క్రింది తెల్పిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన బిడ్ కోరుతూ JMFPL వారు వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించినారు.

రుణగ్రహీత & సహ- రుణగ్రహీతల పేరు మరియు ఎల్ఎఎన్ నెం.	డిమాండ్ నోటీస్ తేది మరియు స్వాధీనత తేది	రిజర్వు ధర	ఇఎండి
1.మెస్సర్స్ ఎస్ఆర్ ప్యాకేజింగ్ 2. శ్రీ మమత కంబం 3.మెస్సర్స్ రాచన్న ట్రాన్స్‌పోర్ట్ 4. శ్రీ మల్లికార్జున్ కంబం ఎల్ఎఎన్ నెం. LHYD24000051588	1. 22-11-2024 2. 19-07-2025	రూ. 2,14,27,000/- (రెండు కోట్ల పధ్నాలుగు లక్షల ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) {మొదటి ఆస్తికి రూ. 1,05,83,252/- (ప్లాట్ నెం. 118 భాగం (ఉత్తర భాగం)లోని ఇంటి నెం. 49-276/5) & రెండవ ఆస్తికి రూ. 1,08,43,748/- (ప్లాట్ నెం. బి-177లోని ఇంటి నెం. 06-బి177)}	రూ. 21,42,700/- (ఇరవై ఒక లక్షల నలభై రెండు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) {మొదటి ఆస్తికి రూ. 10,58,325/- (ప్లాట్ నెం. 118 భాగం (ఉత్తర భాగం)లోని ఇంటి నెం. 49-276/5) & రెండవ ఆస్తికి రూ. 10,84,375/- (ప్లాట్ నెం. బి-177లోని ఇంటి నెం. 06-బి177)}

తనఖా ఆస్తి వివరము: ఆస్తి నెం.1: రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం & మునిసిపాలిటీ, కుత్బుల్లాపూర్ గ్రామంలో ఫేజ్-1, పద్మానగర్ కాలనీ వద్ద (బ్లాక్ నెం.49 ద్వారా కవర్ చేయబడి) సర్వే నెం.లు 93, 94, 96, 99, 102, 107 మరియు 109లలో మొత్తం 200 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. 118 భాగం (ఉత్తర పోర్షన్)లో ఇంటి నెం. 49/276/5లో గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం:ప్లాట్ నెం.117, దక్షిణం: ప్లాట్ నెం.118 భాగం, తూర్పు: ప్లాట్ నెం.115, పడమర: 30' వెడల్పు రోడ్డు.
ఆస్తి నెం.2: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ క్రింద, కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల గ్రామంలో అపురూప టౌన్‌షిప్ వద్ద సర్వే నెం.లు 276 & 277లలో 180.0 చ.గ.లు లేదా 150.48 చ.మీ.ల విస్తీర్ణంలో ప్లాట్ నెం. బి-177లో 2968.59 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో (ఆర్‌సిసి) కలిగి ఇంటినెం. 06-బి177 (పిటిఐఎన్ నెం. 1150401311)తో గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.బి-176, దక్షిణం: ప్లాట్ నెం.బి-178, తూర్పు: ప్లాట్ నెం.బి-174, పడమర: 30' వెడల్పు రోడ్డు.

ఆస్తి తనిఖీ తేది	**11/09/2026**న ఉ. 11.00 గం.ల నుండి మ. 01.00 గం.లు
బిడ్ దాఖలుకు చివరి తేది	**15/09/2026**న సా. 06.00 గం.ల వరకు
వేలం తేది	**16/09/2026**న ఉ. 11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల మధ్య
వేలం ప్రదేశం	జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, యూనిట్ 305, (ఈస్టర్న్ పార్ట్), 3వ అంతస్తు, జేడ్ ఆర్కేడ్, ప్యారడైజ్ హోటల్ ఎదురుగా, ఎంజి రోడ్డు, సికింద్రాబాద్-500003

అమ్మకం నియమ మరియు నిబంధనలు:

1. పైన తెల్పిన ఆస్తి యొక్క పూర్తి వివరణ అధీకృత అధికారి వద్ద లభించును. కావున తనిఖీ కొరకు నిర్ణయించిన తేదీ మరియు సమయమున అధీకృత అధికారి వద్ద ఆస్తులు / డాక్యుమెంట్లను తనిఖీ చేసుకోవచ్చును.
2. సదరు వేలం **జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, యూనిట్-305 (ఈస్టర్న్ పార్ట్), 3వ అంతస్తు, జేడ్ ఆర్కేడ్, ప్యారడైజ్ హోటల్ ఎదురుగా, ఎంజి రోడ్డు, సికింద్రాబాద్-500003** వద్ద భౌతికంగా నిర్వహించబడును.
3. ఔత్సాహిక బిడ్డర్లు వేలంలో వ్యక్తిగతంగా మరియు స్వయంగా పాల్గొనవచ్చును మరియు వ్రాతపూర్వకంగా అతను / ఆమె బిడ్డింగ్‌లో పాల్గొనునట్లు వ్రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వవలెను. ఎటువంటి అధీకృత వ్యక్తి అనుమతించబడరు.
4. ఔత్సాహిక బిడ్డర్లు జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, **చిరునామా: యూనిట్-305 (ఈస్టర్న్ పార్ట్), 3వ అంతస్తు, జేడ్ ఆర్కేడ్, ప్యారడైజ్ హోటల్ ఎదురుగా, ఎంజి రోడ్డు, సికింద్రాబాద్-500003** నుండి టెండరు ఫారములు పొందవచ్చును.
5. ఔత్సాహిక బిడ్డర్లు అధీకృత అధికారి, జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వారికి రిజర్వు ధరలో 10% ధరావత్తుగా పేఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో "జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటు అయ్యేటట్లుగా టెండరు సహిత వేలం అమ్మకం ప్రకటించినట్లు **15/09/2026**న సా. 6.00 గం.లోగా సీలు వేసిన ఎన్వలప్‌లో పూర్తి చేసిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్ దాఖలు చేయవలెను.
6. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరముల కొరకు ఔత్సాహిక కొనుగోలుదారులు **జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, యూనిట్-305 (ఈస్టర్న్ పార్ట్), 3వ అంతస్తు, జేడ్ ఆర్కేడ్, ప్యారడైజ్ హోటల్ ఎదురుగా, ఎంజి రోడ్డు, సికింద్రాబాద్-500003** వద్ద సంప్రదించవచ్చును. **శ్రీ విశాల్ సింగ్ (9989315492)**. సదరు ఆస్తి / లను "ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును.
7. సీలు వేసిన టెండర్లను గుర్తించబడిన వేలం సహిత అమ్మకం ద్వారా **తేది 16/09/2026న** ఉదయం 11.00 గం.లకు ఔత్సాహిక బిడ్డర్ల నందు తెరువబడును. ఒకవేళ అవి సీలు వేసిన టెండర్లు అయినప్పటికీ మూసివేసిన టెండరు విధానంలో ఒకటికి మించి అత్యధిక బిడ్ కోట్ చేసినవి అందుకున్నచో ఆసక్తి గల బిడ్డర్ల మధ్య వేలం నిర్వహించబడును అధీకృత అధికారి విచక్షణ మేరకు నిర్ణయించబడును. అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తి పేరున ఖరారు చేయబడును. అయినప్పటికీ సదరు అమ్మకం జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ యొక్క ఖరారుకు లోబడి ఉండును.
8. విజేత బిడ్డర్ బిడ్ మొత్తంలో (ధరావత్తుతో కలుపుకుని) 25%ను **"జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్", హైదరాబాద్** యొక్క పేరున ఎలక్ట్రానిక్ విధానం / డిడి/ చెక్ ద్వారా దాఖలు చేయవలెను. మిగిలిన మొత్తమును జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా అమ్మకపు ఖరారు తేదీ నుండి 15 రోజులు లోగా విజేత బిడ్డర్ చెల్లించవలెను. అదేవిధంగా ధరావత్తును ఆసక్తి గల బిడ్డర్లందరికి ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి చెల్లించబడును. అమ్మకం ధరలో 25%ను డిపాజిట్ చేయుటలో విఫలమైనచో "జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్" ద్వారా జప్తు చేయబడును మరియు విజేత బిడ్డర్ అటువంటి వైఫల్యములు అమ్మకపు నిబంధనలపై హక్కు కోల్పోదెరు.
9. విజేత బిడ్డర్ 'షేర్ సర్టిఫికెట్' యొక్క రిజిస్ట్రేషన్ కొరకు రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్‌డ్యూటీ కొరకు చెల్లించవలసిన ఫీజు మరియు అధికారికములు లేదా మునిసిపల్ కార్పొరేషన్‌కు చెల్లించవలసిన చట్టబద్ధ బకాయిలు/ పన్నులు / బిల్‌లు మొ॥గు వాటికి కలుపుకుని అన్ని వ్యయములు భరించవలెను.
10. ఏవేని ఇతర బకాయిలు అనగా నీటి / విద్యుత్ బకాయిలు, ఆస్తి పన్ను మరియు ఇతర ఛార్జీలు ఏవేని బకాయిలు ఉన్నచో ఆఫర్ చేసిన ఆస్తికి సుబంధించి అమలులో ఉన్న ఏదేని చట్టం క్రింద లేదా ఎవరేని అధికారి నుండి ఏదేని పర్మిషన్ / ఎన్ఒసి తెలుపుటకు జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఎటువంటి బాధ్యత వహించారు.
11. ఆస్తిపై ఏవేని బకాయిలు, పన్నులు, వ్యాట్, టిడిఎస్, జిఎస్‌టి ఛార్జీలను చట్టబద్ధ లేదా ఇతర విధమైన స్టాంప్ డ్యూటీ ఆస్తి యొక్క అమ్మకంపై రిజిస్ట్రేషన్ ఫీజులతో కలుపుకుని మొ॥గు వాటిని కొనుగోలుదారే భరించవలెను.
12. బిడ్ దాఖలుకు పూర్వమే ఆస్తి యొక్క టైటిల్, విస్తీర్ణం, రకం మొ॥గు వాటితో కలిపి వారంతట వారే తృప్తి పొందిన తరువాత మరియు ఆస్తిపై ఏవేని ఛార్జ్/ రుణములు/ చట్టబద్ధ బకాయిలకు సంబంధించి విచారించుకొనుటలో బిడ్డర్లదే బాధ్యత. బిడ్ దాఖలు చేసిన తరువాత ఆస్తిపై ఏవేని రుణములు, ఛార్జీలకు సంబంధించి ఏవేని క్లెయింలు మరియు ఇతర విషయములు మొ॥గు వాటిపై ఎటువంటి క్లెయింలు అనుమతించబడవు.
13. ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం యొక్క నిబంధనలలో మార్పు లేదా ఎటువంటి కారణం తెలుపకుండా అమ్మకం వాయిదా / రద్దు లేదా అన్ని ఆఫర్లు / బిడ్లు లేదా స్వీకరించుట లేదా నిరాకరించుట అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు.
14. జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వారికి తెలిసిన సమాచారం మేరకు అమ్ముటకు సిద్ధం చేసిన ఆస్తులపై ఎటువంటి రుణభారములు లేవు. ఆసక్తి గల పార్టీలు ఆస్తిపై అధ్యయనం చేసి తృప్తి చెందుటలో వారిదే బాధ్యత. ఇందుకు సంబంధించి పైన తెల్పిన ఆస్తి యొక్క ఫిట్‌నెస్ / టైటిల్‌కు సంబంధించి ఎటువంటి వినతులకు మరియు ఎటువంటి హామీలకు JMFPL వారు బాధ్యత వహించరు.

ఏదేని ఇతర సమాచారం మేరకు సంప్రదించు వ్యక్తి: శ్రీ విశాల్ సింగ్, ఫోన్ నెం: 9989315492 లేదా ఇ-మెయిల్:vishal.singh@jmfl.com **ద్వారా పైన తెల్పిన చిరునామాలో సంప్రదించవచ్చును.**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2), 8(6) & 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల నోటీస్.

వేలంకు పూర్వమే పైన తెల్పిన మొత్తం బకాయితో పాటు నేటి వరకు వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులకు తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు / హామీదారులు/ తనఖాదారులను కోరుతూ విఫలమైనచో పైన తెల్పిన తనఖా పెట్టిన ఆస్తిని వేలం వేసి మరియు ఏవేని బ్యాలెన్స్ బకాయిలను వడ్డీ / ఛార్జీలతో సహా వసూలు చేయబడును. ఒకవేళ వేలం నిర్ణయించిన తేదీన వేలం అమ్మకంలో ఎటువంటి బిడ్ స్వీకరించని యెడల ఔత్సాహిక కొనుగోలుదారు నుండి ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఈ ఆస్తిని అమ్ముటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు పూర్తి స్వేచ్ఛ కలదు. కావున ఈ నోటీసు తేదీ నుండి 7(ఏడు) రోజులు లోగా తనఖా పెట్టిన ఆస్తుల యొక్క స్వాధీనత క్రమంలో జరిపిన పంచనామా / జాబితా రిపోర్టు ప్రకారం స్వాధీనత ఆస్తులు కలిగి ఉన్న మీ **వ్యక్తిగత సామానులు / గృహోపకరణ వస్తువులు తొలగించుట / బదిలీ చేయవలసినదిగా** రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు / హామీదారులు/ తనఖాదారులను కోరడమైనది. ఈ నోటీసు తేదీ నుండి నిర్ణీత 7 (ఏడు) రోజులు లోగా వ్యక్తిగత సామాన్లు / గృహోపకరణ వస్తువులు తొలగించుట / బదిలీ చేయుటలో విఫలమైనచో రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు / హామీదారులు/ తనఖాదారులు వారి బాధ్యత మరియు పర్యవసనంపై "ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అలా" ప్రాతిపదికన తొలగించుట / బదిలీ / అమ్ముటకు కంపెనీ వారు ముందుకు సాగెదరు. ఇందుకు సంబంధించి ఏదేని థర్డ్ పార్టీ క్లెయింలకు కంపెనీ వారు బాధ్యత వహించరు.

ప్రదేశం: హైదరాబాద్,
తేది : 27/08/2026
సం/- అధీకృత అధికారి
జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

ఎరువుల పారదర్శకతకు ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్

22 జిల్లాల్లో అమలు.. నెలాఖరుకు మరో 10 జిల్లాలకు విస్తరణ

రాష్ట్రంలో 2.77 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ) : నిజమైన సాగుదారులకు సబ్సిడీపై యూరియా, ఇతర ఎరువులు సకాలంలో, సమానంగా అందేలా తెలంగాణ ప్రభుత్వం ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్స్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్‌ను అమలు చేస్తోంది. ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు తావులేకుండా పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నారు. రంగారెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాల్లో పైలట్ ప్రాతిపదికన ప్రారంభించిన యాప్‌ను ఆగస్టు 6 నుంచి మరో 10, ఆగస్టు 21 నుంచి మరో 10 జిల్లాలకు విస్తరించారు. ప్రస్తుతం 22 జిల్లాల్లో ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయి. మిగిలిన 10 జిల్లాల్లో ఈ నెలాఖరుకు అమలు చేయనున్నారు. రాష్ట్ర యూరియా యాప్ ద్వారా ఇప్పటివరకు 33.37 లక్షల మంది రైతులు 137.63 లక్షల బస్తాలు బుక్ చేసుకోగా.. 123.93 లక్షల బస్తాలు కొనుగోలు చేశారు. ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా 10.17 లక్షల క్యూఆర్ కోడ్‌లు జారీ కాగా.. 42.34 లక్షల బస్తాలు బుక్, 28.39 లక్షల బస్తాలు కొనుగోలు అయ్యాయి. యాప్ అమలులో ఎదురైన సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సమృద్ధిగా యూరియా నిల్వలు

రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 2.77 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. ప్రస్తుత వానాకాలంలో ఇప్పటివరకు 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయమైంది. గత ఏడాది ఇదే సమయానికి కేవలం 0.32 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ ఉండగా.. ప్రస్తుతం అది గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం 0.33 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ కూడా అందుబాటులో ఉంది. యూరియాతో పాటు డీఏపీ, కాంప్లెక్స్, ఎంవోపీ, ఎస్ఎస్‌పీ ఎరువులు డీలర్లు, సహకార సంఘాలు, మార్క్‌ఫెడ్, కంపెనీల గోదాముల్లో తగినంతగా ఉన్నాయని అధికారులు తెలిపారు. సెప్టెంబర్ కేటాయింపులకు సంబంధించిన అదనపు సరఫరాలు కూడా రాష్ట్రానికి రానున్నాయి.

నిరంతరం పర్యవేక్షణ

ఎరువుల లభ్యత, సరఫరా, రవాణా, పంపిణీని వ్యవసాయశాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో గుర్తించిన సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తోంది. రైతులు అవసరానికి మించి ముందస్తుగా ఎరువులు బుక్ చేసుకోవడం లేదా కొనుగోలుకు తొందరపడాల్సిన అవసరం లేదని వ్యవసాయశాఖ సంచాలకులు బీ. గోపీ తెలిపారు. ప్రతి నిజమైన సాగుదారునికి అవసరమైన ఎరువులు సకాలంలో, పారదర్శకంగా, సమానంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

CAPITALINDIA Rediscover Business

క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయము: 701, 7వ అంతస్తు, అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, డిస్ట్రిక్ట్ సెంటర్, రాజేంద్ర ప్లేస్, పటేల్‌నగర్, న్యూ ఢిల్లీ-110008.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనతో చదవబడుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి(లు) ల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా పైన తెల్పిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / కుదువ పెట్టగా క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకుని ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల నుండి క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్ / సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెందిన బకాయి మొత్తం మరియు రుణం తీరే వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయములతో ఈ క్రింది తెల్పిన బకాయిలను వసూలు చేసుకొనుటకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును. రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము (ఇఎండి) మరియు ధరావత్తు డిపాజిట్ ఆఖరు తేది మొ॥గు వివరములు ఈ క్రింది తెలియజేయడమైనది.

రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ రుణ ఖాతా	డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర, బయానా & ఇఎండి దాఖలుకు చివరి తేది	ఇ-వేలం తేది & సమయం
1. దీక్షిత గార్మెంట్స్ (ప్రొప్రయిటర్ ద్వారా) 2. శ్రీమతి పెంజర్ల సంధ్య భర్త శ్రీ వెండికోలు లక్ష్మీనారాయణ రెడ్డి 3. శ్రీ వెండికోలు లక్ష్మీనారాయణ రెడ్డి తండ్రి శ్రీ వీరారెడ్డి వెండికోలు రుణ ఖాతా నెం. NLNLAPHDB0030816	డిమాండ్ ప్రకటన తేది 17.11.2025 మరియు తేది 13/11/2025 నాటికి రూ. 77,50,992/- (డెబ్బై ఏడు లక్షల యాభై వేల తొమ్మిది వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ అదనం	రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి జడ్‌పిపి, సంగారెడ్డి ఎంపిపి, సంగారెడ్డి జిల్లా మరియు టౌన్ యొక్క సిటీ మునిసిపల్ పరిధి క్రింద రాజంపేట వద్ద బ్లాక్ నెం.7, వార్డు నెం.4 లో సర్వే నెం.లు 380/ఎ, 381/ఎఎ, 382/ఎ లలో మొత్తం 203.3 చ.గ.లు తత్సమాన 170 చ.మీ.ల విస్తీర్ణంతో 187 చ.గ.ల విస్తీర్ణంలో ఓపెన్ ప్లాట్ నెం. 134/ భాగం-ఎ, 16.3 చ.గ.ల ఓపెన్ ప్లాట్ నెం. 133/భాగం -బి లలో 1212 చ.గ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్‌తో కవర్ చేయబడి నిర్మించి సగం పూర్తి అయిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 133/భాగం-ఎ, దక్షిణం: ప్లాట్ నెం. 134/ భాగం-బి, తూర్పు: పొరుగువారి ప్లాట్, పడమర: 30' వెడల్పు రోడ్డు.	రిజర్వు ధర: రూ.80,00,000/- (ఎనభై లక్షల రూపాయలు మాత్రమే) ఇఎండి మొత్తం రూ.8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే) పెంపు విలువ రూ.80,000/- (ఎనభై వేల రూపాయలు మాత్రమే) ఇఎండి డిపాజిట్ చేయుటకు చివరి తేది: 10/09/2026	తేది: 15/09/2026 సమయం: ఉ. 11.00 గం.ల నుండి మ. 02.00 గం.ల వరకు (ప్రతి 5 నిమిషాలకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)

సదరు ఇ-వేలం మెస్సర్స్ 4క్లోజర్ https://bankauctions.in ద్వారా ఆన్‌లైన్‌పై నిర్వహించబడును. అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనల కొరకు మెస్సర్స్ 4క్లోజర్ (హెల్ప్ లైన్ నెం.లు ల్యాండ్ లైన్ - 040-23736405; 8142000061/2, info@bankauctions.in, శ్రీ నితేష్ పవార్, 8142000725, Nitesh@bankauctions.in, శ్రీ శైలేంద్ర కుమార్, 8142000030, shailendra@bankauctions.inకు సంప్రదించవచ్చును లేదా https://bankauctions.in లోని లింక్‌ను రిఫర్ చేయగలరు. తదుపరి వివరముల కొరకు క్యాపిటల్ ఇండియన్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క శ్రీ సందీప్ కుమార్, సీనియర్ మేనేజర్, మొబైల్ నెం.7053016294, ఇమెయిల్ ఐడి: Sandeepk.kumar@capitalindia.com, మనోజ్ కుమార్ వికె, ఏరియా క్రెడిట్ మేనేజర్ - కలెక్షన్ మొబైల్ నెం. 7396621948, ఇమెయిల్ ఐడి: manojkumar.vk @capitalindia.com, మరియు నర్సింగ్ రావు. అసిస్టెంట్ కలెక్షన్ మేనేజర్ - కలెక్షన్ మొబైల్ నెం. 9966178576, ఇమెయిల్ ఐడి: narsing.rao@capitalindia.com ను సంప్రదించవచ్చును.

తేది: 27.08.2026 ప్రదేశం: సంగారెడ్డి (తెలంగాణ)
సం/- అధీకృత అధికారి, క్యాపిటల్ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్

JM FINANCIAL

జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 3వ అంతస్తు, సువాశిష్ ఐటి పార్క్, ప్లాట్ నెం. 68ఇ, ఆఫీస్ దత్త పాద రోడ్డు, టాటా స్టీల్ ఎదురుగా, బొరివలి (ఇ) ముంబయి-400066

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 3తో చదవబడుతూ సెక్షన్ 13 (2) క్రింద

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (JMFPL) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్స్‌లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల వివరమైన డిమాండ్ నోటీస్ ఇప్పటికే జారీ చేసి దిగువ తెలిపిన వివరాల ప్రకారం రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) (ఒక్కరినే లేదా అందరిని కలిపి "బాధ్యతదారులు")/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల)ను సంబంధిత డిమాండ్ నోటీసుతో తెలిపిన మొత్తాన్ని దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం సంబంధిత నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు నోటీసు యొక్క కాపీలు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపబడినవి మరియు అవి దిగువ సంతకందారు వద్ద లభిస్తాయి మరియు సదరు బాధ్యతదారు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు) కోరుకున్న వారు సంబంధిత కాపీలను దిగువ సంతకందారు నుండి ఏ పనిరోజునైన సాధారణ కార్యాలయ పనివేళలలో పొందవచ్చును.
ఇందుకు సంబంధించి సదరు బాధ్యతదారు(లు)చే అమలుచేయబడిన రుణ ఒప్పందం మరియు ఇతర డాక్యుమెంట్లు / రాసి ఇచ్చిన వాటితో చదవబడుతూ, చెల్లింపు తేదీ మరియు / లేదా వసూలు అయ్యే తేదీ వరకు కాలములో దిగువ తెల్పిన సంబంధిత తేదీ నుండి వివరించిన విధంగా తదుపరి వడ్డీతో పాటు సంబంధిత పేర్ల ఎదురుగా దిగువ తెల్పిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోగా JMFPL వారికి చెల్లించవలసినదిగా సదరు బాధ్యతదారు(లు)/చట్టబద్ధవారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(లు)లను మరొకసారి కోరడమైనది. సదరు రుణము తిరిగి చెల్లించుటకు సెక్యూరిటీగా వరుసగా సదరు బాధ్యతదారు(ల)చే JMFPL కు దిగువ తెల్పిన సెక్యూర్డ్ ఆస్తి (లు) తనఖా పెట్టబడినవి.

క్ర. సం	రుణగ్రహీత/సహ- రుణగ్రహీతలు, హామీదారుల పేరు మరియు రుణ ఖాతా నెం.	ఆస్తి వివరణ	13(2) నోటీసు తేది, ఎన్‌పిఏ తేది, తేది నాటికి రావాల్సిన బకాయి మొత్తం
1	1. మెస్సర్స్ జ్ఞాన గంగోత్రి విద్యాలయ ఎద్యుకేషనల్ సొసైటీ 2. శ్రీ రాములు ఇందూర్ 3. శ్రీమతి మంజుల ఇందూర్ 4. శ్రీ పవన్ కుమార్ ఇందుర్కర్ 5. శ్రీ ప్రణయ్ కుమార్ ఇందూర్ రుణ ఖాతా నెం LHYD23000038897	**ఆస్తి-1:** సర్వే నెం.9/బి, 9/బి, 9/ఎ, 9/ఎ, 19/ఎ లోని, తాండూరు మునిసిపాలిటీ పరిధి, రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ మరియు తాండూరు సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద, రంగారెడ్డి జిల్లా, తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, తాండూరు మండలం, షాపూర్ గ్రామం, బ్లాక్ నం.1, వార్డు నం. 2లోని ఖాళీ ప్రదేశంతో పాటు ఒకటవ అంతస్తులో 7408 చ.అ.లు, (గ్రౌండ్ ఫ్లోర్‌లో 7972.25 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో విస్తీర్ణం 4840 చదరపు గజాలు లేదా 4046.8 చదరపు మీటర్లు, పాత ఇంటి నం. 2-1-18/9ఎ మరియు కొత్త ఇంటి నం. 2-1-20/9ఎ యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం. 9 లోని భూమి మరియు కందనెల్లి రోడ్డు, దక్షిణం: విక్రేత నం. 1 ద్వారా విక్రయించబడిన భూమి, తూర్పు: ఎ. విశ్వనాథ్ గౌడ్ యొక్క ఖాళీ స్థలం, పడమర: రాతి పాలిషింగ్ యూనిట్లు మరియు ఇతరుల భూమి. **ఆస్తి-1:** తాండూరు మునిసిపాలిటీ పరిధి, రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ మరియు తాండూరు సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద, రంగారెడ్డి జిల్లా, తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, తాండూరు మండలం, షైపూర్ గ్రామం, బ్లాక్ నం.1, వార్డు నం. 2లోని తాండూరు మండలం, షాపూర్ గ్రామం, సర్వే నెం.7, మొత్తం విస్తీర్ణం 688 చదరపు గజాలు లేదా 575 చదరపు మీటర్లు, ప్లాట్ నం. 33 194 చ.గజాలు లేదా 162.20 చ.మీటర్లు, ప్లాట్ నం. 34 140 చ.గజాలు లేదా 117.05 చ.మీటర్లు, ప్లాట్ నెం. 35 విస్తీర్ణం 135 చ.గజాలు లేదా 112.87 చ.మీటర్లు, ఖాళీ ప్లాట్ నం. 32 విస్తీర్ణం 219 చ.గజాలు లేదా 183.11 చ.మీటర్లు యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: భూమి సర్వే నం.9 భూమి, దక్షిణం:33'-0 వెడల్పు రోడ్డు, తూర్పు: భూమి సర్వే నం. 9 పడమర: ప్లాట్ నం. 31.	1. 17-08-2026 2. 14-08-2026 3. 17/08/2026 నాటికి బకాయి మొత్తం రూ. 1,04,20,094/- (రూపాయిలు ఒక కోటి నాలుగు లక్షల ఇరవై వేల తొంబై నాలుగు మాత్రమే)

* పైన తెలిపిన తేదీన సంబంధిత డిమాండ్ నోటీసులలో మరింత వివరంగా తెలిపిన రేటు ప్రకారం తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో, చెల్లింపు తేదీ మరియు వసూలు అయ్యే తేదీ వరకు ఖర్చు చేసిన అనుషంగిక వ్యయాలు, ఖర్చులు, ఛార్జీలు మొ॥ వాటితో తిరిగి చెల్లించవలెను. సదరు బాధ్యతదారు(లు) పైన తెలిపిన విధంగా JMFPL కు చెల్లింపు చేయడములో విఫలమైతే, సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించు నిబంధనల క్రింద సదరు బాధ్యతదారు(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల)ల యొక్క ఖర్చులు మరియు పర్యవసాన పూర్తి బాధ్యత క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు)/లపై JMFPL బాధ్యులు అవుతారు. కావున సదరు చట్టము క్రింద బాధ్యతదారు(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల)లను JMFPL లోని ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు)ల అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన చేయుటకు మిమ్ములను నిషేధించినారు. ఎవరైనా వ్యక్తి సదరు రూల్స్ లేదా చట్టములోని నిబంధనలను ఉల్లంఘించినచో సదరు చట్టము క్రింద కారాగారము మరియు/ లేదా జరిమానాతో శిక్షార్హులు.

తేది : 27/08/2026
ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి,
జెఎం ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్